DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, ఫిబ్రవరి 7, 2026

## సీఎం పర్యటన ఏర్పాట్లపై
# ములుగు ఎస్పి పరిశీలన

- కొడవటంచ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్
- ముందస్తుగానే స్వయంగా వెళ్లి భద్రతా చర్యలను చేపట్టిన ఎస్పి

6 లో






# మంథనిలో మునిసిపల్ హీట్
## నువ్వా నేనా అన్నట్టు ద్విముఖ పోటీ

- అభివృద్ధి vs అసంతృప్తి అంటూ ప్రచారాలు
- మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరికి?
- కాంగ్రెస్–బిఆర్ఎస్ మధ్య ఉత్కంఠ పోరు
- అధికార పార్టీ పట్టు కొనసాగుతుందా
- రెబల్స్, స్వతంత్రులు ఫలితాలపై ప్రభావం
- ప్రతి పక్ష పార్టీకి పీఠం దక్కుతుందా?

మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరి చేతికి వెళ్లనుందన్న అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తిరిగి మున్సిపాలిటీపై పట్టు సాధిస్తుందా..? లేక ప్రతిపక్షంలో ఉన్న టీఆర్ఎస్ ప్రజల మద్దతుతో పీఠాన్ని కైవసం చేసుకుంటుందా..? అన్న ప్రశ్నకు ఇంకా స్పష్టత రాలేదు. గత కొంతకాలంగా మంథనిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రెండు ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. నాయకులు ఇంటింటి ప్రచారం, సమావేశాలు, కార్యకర్తల సమీకరణలో నిమగ్నమయ్యారు. - మంథని, (డిడి 9 వార్త)

4 లో




## బిఆర్ఎస్ కు బిగ్ షాక్

- కాంగ్రెస్ లోకి 6వ వార్డు మాజీ కౌన్సిలర్.
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు.
- 1,5,13,14,15,16,17,18,32,33,34,35,36 వార్డుల్లో ప్రచారం.
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే భాధ్యత మీది.. అభివృద్ధి చేసే భాధ్యత నాది



8 లో



## తల్లుల దీవెనలు హుండీల్లో
# కోట్లలో కానుకలు

- ఒకరోజే రూ. 2.50 కోట్ల ఆదాయం
- 878 హుండీల లెక్కింపు ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ
- రెండు కోట్లకు పైగా భక్తులతో మహాజాతర ఘన విజయం
- సీతక్క –సురేఖ మొక్కులు ఫలించాయా? భక్తుల విశ్వాసం

7 లో

మేడారం సమ్మక్క –సారలమ్మ మహాజాతరలో తల్లుల దీవెనలతో భక్తులు కోట్లలో కానుకలు సమర్పిస్తున్నారు. మహాజాతర సందర్భంగా హుండీల లెక్కింపు ప్రారంభమైన మొదటి రోజే రూ. 2.50 కోట్ల ఆదాయం రావడం భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. మొత్తం 878 హుండీలు మహాజాతర ప్రాంగణం నుండి దేవాదాయ శాఖ అధికారులు భారీ బస్సులు, కంటైనర్ల ద్వారా హనుమకొండలోని టిటిడి కళ్యాణ మండపానికి తరలించారు. గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హుండీల లెక్కింపును ప్రారంభించారు.

ఏటూరునాగారం, ఫిబ్రవరి 06 (డీడీ9 వార్త)

# ఊపందుకున్న ప్రచారం



- శ్రీలత గెలుపు ఖాయం?
- చదువుకున్న యువ నాయకురాలికే ఆదరణ
- అభివృద్ధే లక్ష్యంగా శ్రీలత అడుగులు

**జనగామ,ఫిబ్రవరి 6,(డిడి9 వార్త)**

జనగామ మున్సిపాలిటీ ఫస్ట్ వార్డులో బీజేపీ అభ్యర్థి కూరాకుల శ్రీలత ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటోంది. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న ఆమెకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. చదువుకున్న యువ నాయకురాలిగా, ఆడపడచుగా అందరితో కలిసిపోయే స్వభావం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.

ప్రచారంలో ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ, పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్న శ్రీలతకు యువత, మహిళలు, వృద్ధుల నుండి మంచి మద్దతు లభిస్తున్నది ప్రత్యర్థుల ఆఫర్లను తిరస్కరించి, బెదిరింపులకు భయపడకుండా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేస్తోంది.

ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటుండటంతో ఫస్ట్ వార్డులో శ్రీలత గెలుపు ఖాయం అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు సాగుతున్న శ్రీలత విజయానికి బాటలు వేస్తున్నారని ఆమె అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




ప్రచారంలో భాగంగా ప్రజలను కలుస్తూ ముందుకు సాగుతున్న శ్రీలతకు ఒక హృదయాన్ని తాకే సంఘటన చోటు చేసుకుంది. ప్రచారానికి వెళ్లిన సమయంలో ఓ వృద్ధ మహిళ ఆమె చేతులు పట్టుకుని ప్రేమగా ముద్దు పెట్టుకుని అక్కున చేర్చుకుంది. ఆ క్షణం అక్కడున్న ప్రతి ఒక్కరిని కదిలించింది. రాజకీయాల్లో సాధారణంగా కనిపించే హడావిడి, ప్రదర్శనల మధ్య--- ఆ సన్నివేశం మాత్రం నిజమైన మానవ సంబంధాల విలువను గుర్తు చేసింది .ఆ వృద్ధ మహిళ చూపిన ఆప్యాయతకు స్పందించిన శ్రీలత కళ్లలో కనిపించిన ఆనందం, బాధ్యతాభావం అక్కడున్న వారందరినీ భావోద్వేగానికి గురిచేసింది.




## కాటాపురం ప్రజలభివృద్ధియె లక్షంగా పనులు...!!

- ఎక్కడెసమస్యవచ్చినా పరిస్క రించడమె లక్షం,,,
- హైస్కూల్ ఆవరణలో బోర్ మరమ్మత్తులు,,,
- కారోబార్,,సిబ్బందిసేవలు మరువలేనివి,,
- సర్పంచు దిడ్డిమోహన్ రావు,,

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 06**

కాటాపురంలోని అన్నివర్గాల ప్రజలభివృద్ధియె లక్షంగా పనులుచేస్తున్నారు,,గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో తాగునీటిని సరఫరా చేసె బోర్ కాలిపోయింది,,ఈవిషయం తెల్సుకున్న సర్పంచు కొత్తకోట ను తెప్పించి బోర్ కు అమర్చమని గ్రామపంచాయితీ సిబ్బందికి తెలిపారు కొత్తదితెచ్చిపెట్టారు బోర్ పనులను పరశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతు గ్రామంలోని వార్డులవారిగా ఎక్కడ ఏ సమస్యవచ్చినా గ్రామపంచాయితీ దృష్టికి తెచ్చినట్లయితె సమస్యను పరిస్కరిస్తారని తెలిపారు గ్రామపంచాయితీ కారోబార్ ,,సిబ్బంది సేవలు మరువలేనిమన్నారు ఎక్కడ సమస్యవచ్చినా సమస్యను పరిస్కారం దినగా సర్పంచు దృష్టికి తెచ్చిపనులు చేస్తున్నారని తెలిపారు గ్రామంలోని ప్రజల అభివృద్ధి లక్షంగా పనులు చేయించడం అధికారుల దృష్టికి కూడాతీసుకెల్లి చేయడం చేస్తున్నట్లు తెలిపారు ,రోడ్లపై చెత్తా, చెదారం తొలగించె పనులు రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలు లేకుండా జి పి సిబ్బందితొ పనులుచేయించడ జరుగుతుందన్నారు ప్రజలుకూడా సాకరించాలని సూచించారు అభివృద్దిలో కాటాపురం అగ్రగామిగా నిలవాలనేది లక్షంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు,, యువకులు,,మహిళలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు సాహకరించినప్పుడె అభివృద్ధికి బాటలు పడుతాయన్నారు,,





## BRS పార్టీ అబద్ధపు ప్రచారం మానుకోవాలి: కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**మంగపేట ఫిబ్రవరి 06డీడీ 9వార్త**

నర్సింహాసాగర్ గ్రామం నుంచి నిన్న "భారీ చేరికలు" జరిగాయంటూ వచ్చిన వార్తా కథనంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తులంతా BRS పార్టీకి చెందిన పాత కార్యకర్తలేనని, వారిలో కొత్తగా చేరినవారు ఎవరూ లేరని వారు స్పష్టం చేశారు. ఆ ఫోటోలో కనిపిస్తున్న వారిలో కేవలం ఒకే ఒక వ్యక్తి దోసిల్ల సంతోష్ మాత్రమే ఉన్నారని, ఆయనకూ BRS పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఆ విషయం ఆయనే బహిరంగంగా చెబుతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. చిన్న పిల్లలను తప్పుదారి పట్టించి రాజకీయ లాభాలు పొందడం BRS నాయకులకు అలవాటైందని వారు విమర్శించారు. BRS పార్టీకు నిజంగా రాజకీయ నిబద్ధత, చిత్తశుద్ధి ఉంటే నర్సింహాసాగర్‌కు వచ్చి బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. పదేళ్ల BRS ప్రభుత్వ కాలంలో దళిత వాడల్లో తట్టేడు మట్టి కూడా పడలేదని ఆరోపించారు.

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే దళిత వాడల్లో సుమారు 45 లక్షల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటినేని హరికృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు గాదె శ్రావణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటెబోయిన నర్సింహారావు, అన్నాల వెంకన్న, దోమల నరేందర్, దోసిల్ల సంతోష్, బందు రాము, బోడ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- **ములుగు మాజీ ఎంపీపీ గంద్రకోట సుధీర్ బృందం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తేదీ:06.02.2026 ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు ములుగు మాజీ ఎంపీపీ గంద్రకోట సుధీర్ తోటి నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు మంత్రి సీతక్క వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గోవిందరావుపేట మండలానికి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ అజాదన్న వారి తమ్ముడు కొయ్యడ చందు గారు మంత్రి సీతక్క గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ములుగు జిల్లా వ్యాప్తంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ములుగు పట్టణంలో మంత్రి సీతక్క చొరవతో జరిగిన అభివృద్ధి పనులు చూసి భవిష్యత్తులో ములుగు పట్టణ అభివృద్ధి సహరిస్తూ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాని అన్నారు. అలాగే ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో మంత్రి సీతక్క



సమక్షంలో చేరారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్,వివిధ మండలాల అధ్యక్షులు, చైర్మన్లు, డైరెక్టర్లు,జిల్లా నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- **మండల విద్యాధికారి వజ్జ తిరుపతి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీయడం, శారీరక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలనీ మండల విద్యాధికారి వజ్జ తిరుపతి సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలను ములుగులోని బండారుపల్లి రెసిడెన్షియల్ నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను ములుగు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.మండలోని 4 క్లస్టర్ లకు చెందిన యువతి, యువకులు పాల్గొనవచ్చుననీ తెలిపారు. అథ్లెటిక్స్, ఆటల ద్వారా ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ఇది ఒక గొప్ప అవకాశం కావడంతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తదుపరి స్థాయిలో పోటీ చేసే అవకాశం కూడా లభించుననీ సూచించారు. యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కప్ క్రీడల పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తా జూపల్లి దంపతులు

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 05(డి డి9 వార్త)**

ఎంతో కాలంగా అభివృద్ధిని నోచుకోని అశ్వరావుపేట పట్టణాన్ని కొత్తగా ఏర్పడిన అశ్వరావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని ఉన్నతమైన లక్ష్యంతో మీ ముందుకు వస్తున్నామని ప్రజలందరూ ఆశీర్వదించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి శశికళ, రమేష్ కోరారు. ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు, మరియు 6 వార్డు పలు వార్డులలో ఇంటింటి ప్రచారం జూపల్లి దంపతులు చేశారు. ఆయన మాట్లాడుతూ పట్నంలో డ్రైనేజీ, పక్కా గృహాలు, త్రాగునీటి సమస్య, వంటి పలు సమస్యలు ఉన్నాయని వాటిని మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పలుమార్లు అన్ని వార్డుల్లో కలయి తిరుగుతూ ఇప్పటికే హామీ ఇచ్చారని, ఆయన అడుగుజాడల్లో ముగ్గురు మంత్రుల అండదండలు మెండుగా ఉన్న మన అశ్వరావుపేట ని అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలని మా కోరిక, మా కోరిక తీర్చాలంటే మన పార్టీ కౌన్సిలర్ల అభ్యర్థులైన కాంగ్రెస్ ప్యానల్స్ కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పట్టణంలో కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాళ్ళ మాయలో పడి మన అభివృద్ధిని కుంటుపరచొద్దని మనమందరం కలిసి పట్టణాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కార్యకర్తలు ఎన్నికల ప్రచారం సిద్ధమవుతూ ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని వారికి నా హృదయపూర్వక అభినందిస్తున్నాని ఆయన తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, మాట్లాడుతూ రమేష్ గారు సేవలు ఇప్పటికే గ్రామ గ్రామాన చూస్తున్నామని ఆయన సేవలు కొత్తగా ఏర్పడిన మన అశ్వరావుపేట మున్సిపాలిటీ కి కావాలని మనస్ఫూర్తిగా మన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు యువత ముందుకు వచ్చి జూపల్లి శశికళ, మరియు జూపల్లి రమేష్ గారి ప్యానల్ గెలిపించుకోవాలని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు.



ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, ముబారక్ బాబా ,పార్థసారథి, జూపల్లి ప్రమోద్, తాడేపల్లి రవి, కోలా లక్ష్మీనారాయణ, నంద్రు రమేష్, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు ,యువకులు, ప్రజలు పాల్గొన్నారు.




# టిపియూ క్యాలెండర్ ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఎఎంఓ శ్యాంసుందర్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి టి. ప్రభాకర్ కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు బండి సురేష్ ల చేతుల మీదుగా టీటీయు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజేందర్. సూత్రాల రవి, దీప్తిలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బాలికోన్నత పాఠశాలకు రూ. 75 వేల వితరణ

- **ఏసీఈ విద్యాసంస్థల చైర్మన్ గోపాలకృష్ణమూర్తి ఉదారత**
- **డైనింగ్ హాల్ పునరుద్ధరణ.. విద్యార్థినుల హర్షం**




**భద్రాచలం, ఫిబ్రవరి 6 డిడి9 వార్త**

స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు అండగా నిలిచారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఏసీఈ (ACE) గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్పర్సన్ వై.వి. గోపాలకృష్ణమూర్తి పాఠశాలలోని డైనింగ్ హాల్ మరమ్మతుల నిమిత్తం రూ. 60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మరో రూ. 15 వేలను విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తం రూ. 75 వేలతో డైనింగ్ హాల్‌కు నూతన గేటు ఏర్పాటు చేయడంతో పాటు, ఆకర్షణీయమైన రంగులు వేయించి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చదువే అన్ని సమస్యలకు పరిష్కారం: గోపాలకృష్ణమూర్తి ఈ సందర్భంగా విరాళం అందజేసిన గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు విద్య ద్వారానే పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అవసరాలకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దాతృత్వానికి ధన్యవాదాలు: హెచ్ఎం రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమల రమ మాట్లాడుతూ.. గోపాలకృష్ణమూర్తి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు విద్యపై ఉన్న మక్కువ, సమాజం పట్ల ఉన్న బాధ్యతకు ఈ విరాళమే నిదర్శనమని కొనియాడారు. డైనింగ్ హాల్ పునరుద్ధరణ వల్ల విద్యార్థినులకు మధ్యాహ్న భోజన సమయంలో ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, పూర్వ విద్యార్థి మాధవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.


# సరోజ ఆశ్రమంలో ఆస్ట్రేలియా వాసి 'రాబిన్' ఉదారత

**భద్రాచలం, ఫిబ్రవరి 06 డిడి9 వార్త**

భద్రాచలంలోని సరోజ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాథ వృద్ధులకు ఆస్ట్రేలియాకు చెందిన రాబిన్ జఫ్ఫ్రీ అండగా నిలిచారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, దుర్గా స్వీట్స్ యజమాని, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీరామ సభ్యులు బిర్రు సుధాకర్ సరిత దంపతుల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

భారత పర్యటనలో భాగంగా భద్రాచలం సందర్శించిన రాబిన్ జఫ్ఫ్రీ, సరోజ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులతో సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా సుమారు 50 వేల రూపాయల విలువైన రగ్గులను వందమంది వృద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం వారికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబిన్ జఫ్ఫ్రీ మాట్లాడుతూ... తన భారత పర్యటనలో భాగంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించడం, నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు తన వంతు చేయూతనివ్వడం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇచ్చాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సాయికుమార్, మీనా, సాగర్, కృష్ణ, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.





## 9వ డివిజన్ గెలుపు బాటలో బి జె పి, అభ్యర్థి మచ్చ విశ్వస్

- **మద్దతుగా బి జె పి, ఎస్ సి, మోర్చా సెక్రటరీ ఎస్ కుమార్.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 7:**

రామగుండం 9వ డివిజన్ బి జె పి,అభ్యర్థి మచ్చ విశ్వస్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు, తనకి మద్దతుగ అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు మహిళలు పాల్గొన్నారు, ప్రచారంలో భాగంగా ఎస్ కుమార్ మరియు మచ్చ విశ్వస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు నమ్మొద్దని కాంగ్రెస్ హిందూ ఆరాధ్య దైవల గుళ్ళు కూల్చి పాపం చేసిన ఇటువంటి పార్టీని నమ్మి మళ్ళీ మోసపోవద్దని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మళ్ళీ కూల్చివేతలు మొదలవుతయాని చిరు వ్యాపారులు ప్రజలు రోడ్డు పాలు కావడం ఖాయం అని వారు వాఖ్యానించారు అభివృద్ధి చేసే బి జె పి, అభ్యర్థులని గెలిపించి ప్రజాస్వామ్యన్ని కాపాడాలని కోరారు.



## అభ్యర్థులకు, ఉద్యోగులకు తగిన ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6:**

మున్సిపల్ ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులకు, ఎన్నికలలో పాల్గొనే ఉద్యోగులకు తగిన ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి

డోర్నకల్ మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ లో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల రిసెప్షన్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ ప్రదేశాలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎలా కేంద్రాలను నిర్వహించాలి అనే అంశాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.అభ్యర్థులు, ఉద్యోగులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని ఎన్నికల సంఘం (కమిషన్) సూచించిన ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,

వారి వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక మున్సిపల్ కమిషనర్ ఉదయ్, తాహసిల్దార్ రాఘవరెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరికి దక్కనుంది? కాంగ్రెస్‌కేనా.. టీఆర్ఎస్‌కేనా..? ఉత్కంఠలో ప్రజలు

**మంథని, జనవరి 06 (డిడి 9 వార్త)**



మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరి చేతికి వెళ్లనుందన్న అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తిరిగి మున్సిపాలిటీపై పట్టు సాధిస్తుందా..? లేక ప్రతిపక్షంలో ఉన్న టీఆర్ఎస్ ప్రజల మద్దతుతో పీఠాన్ని కైవసం చేసుకుంటుందా..? అన్న ప్రశ్నకు ఇంకా స్పష్టత రాలేదు. గత కొంతకాలంగా మంథనిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రెండు ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. నాయకులు ఇంటింటి ప్రచారం, సమావేశాలు, కార్యకర్తల సమీకరణలో నిమగ్నమయ్యారు.

**అధికార కాంగ్రెస్ ఆశలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మంథనిలోనూ అదే ప్రభావం కనిపిస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ మద్దతు తమకు కలిసి వస్తాయని భావిస్తున్నారు.

మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు చేపట్టామని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ప్రజలు తమ పనితీరును గమనించి మరోసారి అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రతిపక్ష టీఆర్ఎస్ వ్యూహం**

ఇక టీఆర్ఎస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గతంలో తమ పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రచారం సాగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి, స్థానిక సమస్యలపై ప్రజల్లో ఉన్న ఆవేదనను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా నీటి సమస్య, పారిశుద్ధ్యం, నిరుద్యోగం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది.

**రెబల్స్, స్వతంత్రుల ప్రభావం**

ఈ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థులు, స్వతంత్రులు కూడా కీలక పాత్ర పోషించే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అసంతృప్త నేతలు బరిలో ఉంటే ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కొన్ని వార్డుల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో ఫలితాలు అనూహ్యంగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

**ప్రజల నిర్ణయమే కీలకం**

మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరి చేతికి వెళ్లాలన్నది పూర్తిగా ప్రజల తీర్పుపైనే ఆధారపడి ఉంది. అభివృద్ధి, పారదర్శక పాలన, సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని ఓటర్లు స్పష్టం చేస్తున్నారు.

పార్టీ కన్నా పనితీరే ముఖ్యం" అనే అభిప్రాయం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఎవరు నిజంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తారో వారికే ఓటు వేస్తామని పలువురు అంటున్నారు.

**ఉత్కంఠభరిత పోటీ**

ప్రస్తుతం కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ కొనసాగుతోంది. చివరి నిమిషం వరకు ప్రచారం, వ్యూహాలు, నాయకుల కదలికలు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

మొత్తానికి మంథని మున్సిపాలిటీ పీఠం ఎవరికి దక్కనుందన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే తేలనుంది. అప్పటివరకు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

# సిరిపురంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహణ

**మంథని, జనవరి 06 (డిడి 9 వార్త)**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, హైదరాబాద్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (NSS) ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా 6వ రోజు ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జబ్బు పడిన 483 పశువులకు చికిత్స అందించగా, 182 పశువులకు గాలికుంటు, ముద్దచర్మ వ్యాధి, రేబిస్ వంటి వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అలాగే 22 పశువులకు చూడి పరీక్షలు, 8 పశువులకు గర్భకోష వ్యాధులకు చికిత్స అందించారు. 330 దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చి, 2 పశువులకు శస్త్రచికిత్సలు నిర్వహించారు. అంతేకాకుండా పాడి పశువుల నిర్వహణ, జీవాల యజమాన్య పద్ధతులు, పశుపోషణ, వివిధ రకాల పశు గ్రాసాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విషయాన్ని మంథని మండల పశువైద్య అధికారి డాక్టర్ టి. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె. విజయభాస్కర్, హైదరాబాద్ పశు వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ లత, డాక్టర్ డి. అనుష, డాక్టర్ ఎస్. ప్రత్యూష, మేఘా నాయక్, పీజీ, యూజీ



విద్యార్థులు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు. వారితో పాటు సిరిపురం సర్పంచ్ గోదారి లక్ష్మీ రాయమల్లు, ఉపసర్పంచ్ ఈసంపల్లి నారాయణ, వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారులు బి.హన్మండ్లు, వెంకన్న, వాక్సినేటర్ అజయ్, గోపాలమిత్రాలు పానుగంటి సంజీవ్ కుమార్, కొండయ్య, రామకృష్ణ, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ను తనిఖీ చేసిన ఏటీడిఓ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం)ఫిబ్రవరి 6:**

బయ్యారం మండలం లోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను ఏటీడిఓ భాస్కరరావు అకస్మికంగా తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏటీడిఓ భాస్కర్ రావు అన్నారు.పాఠశాలలో రిజిస్టర్లు,తరగతి గదులు,భోజనంలో నాణ్యత,పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించి,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పదో తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత పొందే విదంగా చూడాలని ఉపాధ్యాయులకి ఆదేశించారు.రోజు వారిగా విద్యార్థుల అభ్యాసన సామర్ధ్యాలను పరిశీలిస్తూ ,ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయుల



కు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వార్డెన్ లాలయ్య, పీడీ వాలు టీచింగ్ స్టాఫ్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**చర్ల, ఫిబ్రవరి 6(డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ





రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన గోపి రజక

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి 9 వార్త)**

రేవంత్ సర్కార్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి బస్వరాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో 6శుక్రవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ ఏనుముల రేవంత్ రెడ్డి కోడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో స్పీకర్ మధుసూదనా చారి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో రజక కులస్తుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని అదేవిధంగా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు కానీ వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలకు పుట్టినిల్లుగా పేరుందని



ఈ సందర్భంగా గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బతుకుతున్న రజకుల జీవన విధానం తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. సమావేశానికి మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రొల్ల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సాయిలు, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్,బైరందిబ్బ విఠల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య శక్తులను గెలిపించండి ఎమ్మెల్యే జారె

- 19,21,12 వార్డుల విస్తృత ప్రచారం.
- .సీనియర్ నాయకులుజేష్ట .సత్యనారాయణ చౌదరి.
- .సిపిఎం అభ్యర్థి తగరం . నిర్మల.
- .మాజీ సర్పంచ్ అట్టం రమ్య. గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

**అశ్వరావుపేట: ఫిబ్రవరి06(డి డి 9 వార్త)**

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 21వ వార్డు నుంచి సీపీఎం పార్టీ అభ్యర్థి తగరం నిర్మల గారు

అలాగే 12వ వార్డు నుంచి సీపీఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అట్టం రమ్య (పోకల) గారు మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్నారు

అభ్యర్థుల విజయం కోసం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆయా వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ విపక్షాల మాయమాటల రాజకీయాలు కాదు పని చేసే నాయకత్వం కావాలంటే ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య శక్తులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ సిపిఎం పార్టీల నుంచి పోటీ చేస్తున్న జేష్ట. సత్యనారాయణచౌదరి,తగరం నిర్మల, అట్టం రమ్య గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల నాయకులు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత ,యొక్క వార్డుల ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు...







# దోమల నివారణకు రత్నాపూర్‌లో ఫాగింగ్

**మంథని, జనవరి 06 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా గురువారం రాత్రి ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రత్నాపూర్ రాంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో దోమల బెడద పెరగడంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫాగింగ్ చేయడం జరిగింది. ఫాగింగ్ ద్వారా దోమల సంఖ్యను తగ్గించి, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.



# వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల తొలగింపు

**మంథని, జనవరి 06 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మలను శుక్రవారం తొలగించారు. ఈ పనులను గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. 5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ పరిసరాల్లో అధికంగా పెరిగిన తుమ్మల వల్ల ఇబ్బందులు ఏర్పడటంతో జెసిబి యంత్రంతో తొలగింపు చేపట్టారు. అదేవిధంగా సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ వరకు రోడ్డు వెంబడి పెరిగిన తుమ్మలు, చెత్తా చెదారాన్ని కూడా తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు బోగే సతీష్, సోమరపు కనకయ్య, సూత్రం నరేష్, సూత్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర కేఫ్ సెంటర్ – టీ పాయింట్ ప్రారంభం

**మంథని, జనవరి 06 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం సెంటేనరి కాలనీ టౌన్ మార్కెట్ సెంటర్‌లో కొయ్యడ స్వామికి చెందిన హరిహర కేఫ్ సెంటర్ - టీ పాయింట్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మహేష్, రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లేల భాగ్యలక్ష్మి కొమురయ్య, రామయ్యపల్లె మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటలతోనే మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

- **ఘనంగా శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ 'డే' వేడుకలు**
- **విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే, ఐటీడీఏ పీఓ**




**భద్రాచలం, ఫిబ్రవరి 06 (డిడి9 వార్త)**

జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఏవైనా జరుగుతున్నప్పుడు వయస్సు, హోదా అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొంటే, చిన్ననాటి ఆటల జ్ఞాపకాలు గుర్తుకొచ్చి మనసుకు అపూర్వమైన ఆనందాన్ని ఇస్తాయని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు.

గురువారం రాత్రి భద్రాచలంలోని శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో క్లబ్ డే సందర్భంగా నిర్వహించిన టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు సాగిన ఈ క్రీడా పోటీల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి విధి నిర్వహణలో బిజీగా ఉండే అధికారులు కొంత సమయం ఆటవిడుపుగా గడపడానికి శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. క్లబ్ డే సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్లబ్ డే వేడుకలలో భాగంగా నిర్వహించిన టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో మొత్తం 18 జట్లు పాల్గొన్నాయని, వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు బృందాలుగా ఏర్పడి క్రీడల్లో పోటీ పడ్డారని తెలిపారు.

షటిల్ బ్యాడ్మింటన్‌లో మొదటి బహుమతిని ఐటీడీఏ పీఓ బి. రాహుల్, ఆనంద్ జట్టు, రెండవ బహుమతిని వరుణ్, శేఖర్ జట్టు గెలుచుకున్నారు. టెన్నిస్‌లో మొదటి బహుమతిని సలీం, రాజు జట్టు, రెండవ బహుమతిని ఐటీడీఏ పీఓ రాహుల్, రాజేందర్ జట్టు సాధించారు.

అలాగే కిన్నెరసానిలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన హరిప్రసన్నకుమార్, కుంజ సురేష్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో శ్రీ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఐటీడీఏ పీఓ రాహుల్, జడ్జి శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డాక్టర్లు రమేష్ చంద్ర, విజయ్ రావు, భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణతో పాటు క్లబ్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల సమస్యలపై సమరభేరి

- **ఈనెల 17న 'చలో ఇంద్ర పార్క్' నిరాహార దీక్షకు పిలుపు**



**గోవిందరావుపేట, ఫిబ్రవరి6 (డిడి 9 వార్త)**

కల్లుగీత కార్మికుల పెండింగ్ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 17న 'చలో ఇంద్ర పార్క్' పేరుతో నిరాహార దీక్ష నిర్వహించి ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తామని తెలిపారు.

పసర రాంపూర్ తాటి వనంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, రెండు సంవత్సరాలు పూర్తయినా ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు.

మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని, తాడి కార్పొరేషన్ చెక్కులను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రద్దు చేసిన సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు.

50 ఏళ్లు పూర్తయిన గీతా కార్మికులకు పెన్షన్ సైట్‌ను తెరవకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ వాహనం ఇవ్వాలని, ప్రమాద మరణాలపై రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా జీఓను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కల్లుగీత కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే ఈనెల 17న చలో ఇంద్ర పార్క్ నిరాహార దీక్షను విజయవంతం చేస్తామని, అయినా స్పందన లేకపోతే 'చలో అసెంబ్లీ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మేరుగు సుధాకర్ గౌడ్, గండు రాంబాబు గౌడ్, పూజారి సారంగం గౌడ్, బుర్ర వెంకన్న గౌడ్, బొమ్మగాని షణ్ముఖ గౌడ్, జక్కు మొగిలి గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, పెరుమాండ్ల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ములుగు ఎస్ పి పరిశీలన

- **కొడవటంచ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్**
- **ముందస్తుగానే స్వయంగా వెళ్లి భద్రతా చర్యలను చేపట్టిన ఎస్ పి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపాలపల్లి పర్యటన లో భాగంగా కొడవటంచ గ్రామం, రేగొండ మండలం లక్ష్మీనరసింహా స్వామి ఆలయ సందర్శన సందర్భంగా ములుగు ఎస్ పి కి బాధ్యతలు అప్పగించగ ఎస్ పి ముందస్తుగానే స్వయంగా వెళ్లి బందోబస్తు చర్యలను చేపట్టారు.

ఆలయ ప్రాంగణం, హెలీప్యాడ్, ఎన్‌రూట్ మార్గాలు, బైక్ పేట్రోలింగ్, ఆలయ యాక్సెస్ కంట్రోల్, ఆలయ గెస్ట్ హౌస్, పార్కింగ్ ప్రాంతాలు తదితర కీలక ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై స్థానిక అధికారులకు సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటన సురక్షితంగా, సజావుగా జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ విభాగం అప్రమత్తంగా విధులు నిర్వహించేలా బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఘనపూర్ సి ఐ కరుణాకర్, ఎస్ ఐ రాజేష్ పాల్గొన్నారు.



# నారవారిగూడెంలో అగ్ని ప్రమాదం

**అశ్వరావుపేట:ఫిబ్రవరి06( డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మండలం నారవారిగూడెం గ్రామంలో పామ్ ఆయిల్ నర్సరీలో పనిచేస్తున్న నర్సరీ అసిస్టెంట్ పనిచేస్తున్న *చిన్నకోటి* ఇల్లు ఈరోజు ఉదయం ఎవరు లేని సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా అగ్ని ప్రమాదం ద్వారా కాలిపోవడం జరిగింది, వారికి కట్టు బట్టల తప్ప ఇంటిలో ఉన్న సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి . కేవలం కూలి పని ఆధారంగా జీవనం సాగిస్తున్నారు, ఇప్పుడు వారి కుటుంబం దురదృష్టవశాత్తు రోడ్డుపాలు కావడం జరిగింది, వారు విలపించుతున్న తీరును చూస్తే అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. అశ్వరావుపేట ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసినారు. అశ్వరావుపేట రెవెన్యూ సిబ్బంది వచ్చి పంచనామ చేసినారు.

# బ్యాంకు ఖాతాదారులకు అవగాహన సదస్సు..

- **పాల్గొన్న విజయవాడ జాగృతి ఫౌండేషన్ కళాజాత బృందం.**

**ఫిబ్రవరి 06 డి డి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం గ్రామీణ బ్యాంక్ నూగురు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు ఆర్థిక డిజిటల్ అక్షరక్షత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఏ. రత్నాకర్ మాట్లాడుతూ.. ఖాతాదారులు బ్యాంక్ అందించే వివిధ సేవలను సద్వినియోగం చేసుకొని రుణాలు పొందుతూ, సకాలంలో చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని సూచించారు. ఖాతాదారులందరూ భీమ సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. జాగృతి ఫౌండేషన్ విజయవాడకు చెందిన కళాజాత బృందం శుక్రవారం ఆటపాటల రూపంలో రైతుల స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లకు అవగాహన కల్పించింది. ఆర్థిక అక్షరాస్యత సౌజన్యంతో పాటు, డిజిటల్ అక్షరాస్యత పై కూడా వివరించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచిత సందేశాలు, ఓటీపీలను ఎవరికి చెప్పరాదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానమై ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఖాతాదారులకు సేవలందించడమే తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సుబ్బారావు, క్యాషియర్ శ్రీహర్ష, సిబ్బంది అంబటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలే ఎజెండాగా బీజేపీ వార్డు కౌన్సిలర్ ప్రచారం



**జనగామ ఫిబ్రవరి 6 (డిడి 9 వార్త)**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని,బిజెపి బలపరిచిన 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాజారపు రజనీ,2వ వార్డు అభ్యర్థి రడపాక ప్రదీప్ కమలం పువ్వు గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని,నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రభారి దొంతి దేవేందర్ రెడ్డి,ఎన్నికల ఇంచార్జి నవ్య రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలే ఎజెండా గా చేసుకొని అభివృద్ధి చేస్తాం అని పిలుపునిచ్చారు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు మరియు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల దీవెనలు హుండీల్లో కోట్లలో కానుకలు

- **తల్లుల దీవెనలు హుండీల్లో కోట్లలో కానుకలు**
- **ఒకరోజే రూ.2.50 కోట్ల ఆదాయం...**
- **878 హుండీల లెక్కింపు ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**
- **రెండు కోట్లకు పైగా భక్తులతో మహాజాతర ఘన విజయం**
- **సీతక్క–సురేఖ మొక్కులు ఫలించాయా? భక్తుల విశ్వాసం**

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 06 (డీడీ9 వార్త):**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో తల్లుల దీవెనలతో భక్తులు కోట్లలో కానుకలు సమర్పిస్తున్నారు. మహాజాతర సందర్భంగా హుండీల లెక్కింపు ప్రారంభమైన మొదటి రోజే రూ.2.50 కోట్ల ఆదాయం రావడం భక్తులను ఆశ్చర్యానికి గురి చేసింది.

మొత్తం 878 హుండీలు మహాజాతర ప్రాంగణం నుండి దేవాదాయ శాఖ అధికారులు భారీ బస్సులు, కంటైనర్ల ద్వారా హనుమకొండలోని టిటిడి కళ్యాణ మండపానికి తరలించారు. గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హుండీల లెక్కింపును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత మహాజాతరలతో పోలిస్తే ఈసారి సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు జాతరకు హాజరయ్యారని తెలిపారు. అదే స్థాయిలో హుండీల ఆదాయం కూడా పెరిగే అవకాశముందని అన్నారు.

హుండీల లెక్కింపు ప్రారంభమైన రోజే రూ.2.50 కోట్ల ఆదాయం రావడంతో భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా పది రోజుల పాటు హుండీల లెక్కింపు కొనసాగనుండటంతో మొత్తం ఆదాయం భారీగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి జాతరకు వచ్చిన భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు తెలిపారు.

జాతర ప్రాంగణంలో భక్తులకు కల్పించిన సౌకర్యాలు మెరుగ్గా ఉండటం, రోడ్ల విస్తరణ, దర్శనం సులభతరం కావడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. మంత్రులు సీతక్క మరియు కొండా సురేఖ తల్లులకు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లుల దీవెనలతోనే హుండీల ఆదాయం భారీగా వచ్చిందని భక్తులు భావిస్తున్నారు.

మహాజాతర నిర్వహణలో మంత్రి సీతక్క కృషి విశేషమని, గద్దెల అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలుతో జాతర ప్రాంగణం రూపురేఖలు మారాయని అధికారులు తెలిపారు.

సమ్మక్క-సారలమ్మ పూజారులు, ట్రస్ట్ సభ్యులు జెగ్గారావు ఆధ్వర్యంలో మునేందర్, కృష్ణ, వసంతరావు, స్వామి, కొక్కెర రమేష్, సురేందర్, బోజారావు, జనార్ధన్, కాకసారయ్య, కాక వెంకటేశ్వర్లు, గోవర్ధన్ తదితరులు జాతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ ఇర్ప సుకన్య-సునీల్, దేవాదాయ శాఖ సిబ్బంది జగదీష్, మధుసుదన్, బాలకృష్ణ తదితరులు సహకరించారు.







# జనగామ జిల్లాలో పెద్దపులి కలకలం

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి 9 వార్త)**

రఘునాథపల్లి మండల పరిధిలో పెద్దపులి సంచారం స్థానిక ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. గత రాత్రి లింగాల గణపురం మండలం మీదుగా రఘునాథపల్లి మండలం మండేల గూడెం గ్రామంలో పరిశే రాజు వ్యవసాయ భావి వద్ద లేగా దూడను పులి చంపినట్లు స్థానికులు భావిస్తున్నారు. దీంతో చుట్టుపక్కల గ్రామస్తులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లే రైతులు, ఒంటరిగా బయట తిరిగే వారు జాగ్రత్తగా ఉండాలని సాయత్రం పశువులను ఇంటి వద్ద తోలుకొవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారం

**భూపాలపల్లి ఫిబ్రవరి 6 ( డిడి 9 వార్త )**



భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి లో నెలకొన్న విద్యుత్ సమస్య ను సర్పంచ్ సరిత ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించారు. సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకు రాగానే ఆమె విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరించారు. అధికారుల దృష్టికి తీసుకు పోగానే స్పందించిన ఏఈ శ్రీకాంత్, లైన్ ఇన్స్ పెక్టర్ సదానందం, సిబ్బంది రాజు, వెంకటి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు విప్పలమడక సర్పంచ్ ఎంపిక

- **ఉత్తర్వులు మంజూరు చేసిన డిపిఓ**



**వైరా, ఫిబ్రవరి 6(డిడి 9న్యూస్ ):**

హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ భవన్ లో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహిళా గ్రామ పంచాయితీ సర్పంచ్ల శిక్షణా తరగతులకు వైరా మండలంలోని విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణిని జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఎంపిక చేశారు. ప్రతి జిల్లా నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానం అందిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ అభివృద్ధికి విశేషకృషి చేస్తున్న విప్పలమడక సర్పంచిని ఈ శిక్షణ తరగతులు కు ఎంపిక చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పాలనలో మహిళా సాధికారత అనే అంశంపై ఐదు రోజులపాటు శిక్షణను ఇవ్వనున్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం మండలంలోని జీకే బంజర సర్పంచ్ ఎం.జ్యోతి, చింతగుర్తి టీ.ప్రియాంక, కొణిజర్ల మండలం మేకాలకుంట గ్రామ సర్పంచ్ బి.అనితలను ఈ తరగతులకు ఎంపిక చేశారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

- కాంగ్రెస్ లోకి 6వ వార్డు మాజీ కౌన్సిలర్.
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు.
- 1,5,13,14,15,16,17,18,32, 33,34,35,36 వార్డుల్లో ప్రచారం.
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది.

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 7:** మున్సిపల్ ఎన్నికల కు ముందు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంకటేష్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకోబోతున్నామన్నారు. ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంట రమేష్, మాదూరి వినోద్, ఇల్లందుల రజనికృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచాల వరప్రసాద్, నార్ల నాగభూషణం, కొమురవెల్లి జయప్రకాష్, వెలిశాల రాజు, గిరి, సతీష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ స్కూల్‌లో చెస్ కోచింగ్ క్లాసుల ప్రారంభం

**వైరా, ఫిబ్రవరి 6(డిడి 9 వార్త):** పట్టణంలో ఉన్న విజ్ఞాన్ స్కూల్‌లో నేటి నుంచి చెస్ కోచింగ్ క్లాసులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపల్ రుంజా జయప్రకాష్ ఆధ్వర్యంలో నేషనల్ చెస్ కోచ్ చెలిమల్ల గోపికృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జయప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు మానసిక నైపుణ్యాలు, మేధస్సు, జ్ఞాపకశక్తి నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో చెస్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. చదరంగం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చెస్ క్లాసులకు స్పందించి, తమ ఆనందాన్ని కరతాళధ్వనుల ద్వారా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధిహామీ పేరు మార్పు చేయొద్దని వినతిపత్రం

- జేఏసీ నాయకులు మందడి ఇజ్రాయిల్

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 6, ( డిడి 9 వార్త )** కేంద్ర ప్రభుత్వం బీజేపీ మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం పేరు మార్చాలని చేస్తున్న కుట్రపూరితమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పాలేరు నియోజకవర్గ జేఏసీ సంఘాల నాయకులు మందడి ఇజ్రాయిల్ అన్నారు. తిరుమలయపాలెం మండలకేంద్రంలో శుక్రవారం మండల అధికారి పీడీపీ శ్రీదేవీ ను మందడి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో జేఏసీ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పేరులో ఎటువంటి మార్పులు చెయ్యకుండా యథావిధిగా పేరు కొనసాగేవిధంగా చూడాలని వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం లో ఫీల్డ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చెయ్యాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరించి మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం పేరు మార్చాలని చూస్తే ఏటువంటి ఉద్యమం చేయడానికైనా జేఏసీ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని వెనకడే ప్రసక్తేలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు షేక్ మియా పంది అంజయ్య షేక్ సలీహా బేగం అల్లి గీత ఎస్ కె శిలార్,లంజపల్లి వీరస్వామి, పోలేపొంగు నాగేశ్వరరావు నేతగాని ప్రభాకర్,ఎస్.కె పాషా,గుగులోత్ పాప,తదితరులు పాల్గొన్నారు.





## జనగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి9) వార్త**

న్యాయంగా నిర్వహించేందుకు ACP పాండేరే నితిన్ చేతన్ గారి ఆధ్వర్యంలో, SHO సత్యనారాయణ రెడ్డి, SIs, పోలీస్ సిబ్బంది, అలాగే RAF డిప్యూటీ కమాండెంట్ టి.పి. బగేల్, ఇన్‌స్పెక్టర్లు రమణ రెడ్డి & ఖాలిద్ మరియు 40 మంది RAF బలగాల సహకారంతో ఎన్నికల పట్రోలింగ్ నిర్వహించబడింది. సున్నితమైన మరియు అప్రమత్తత అవసరమైన ప్రాంతాలలో పాదచర్యలతో పాటు వాహనాల ద్వారా విస్తృత పట్రోలింగ్ చేపట్టి శాంతిభద్రతలను కాపాడడం, ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నివారించడం, అలాగే ప్రజలు మరియు ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా చర్యలు తీసుకున్నారు. సంయుక్త పట్రోలింగ్ ద్వారా కఠిన పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితులకు తక్షణ స్పందన, పట్టణమంతటా సురక్షితమైన పోలింగ్ వాతావరణం కల్పించడం నిర్ధారించబడింది.”

## 36 వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి

# మంతెన పుష్పలీలను గెలిపించాలి

**డిడి9వార్త /రామగుండం ఫిబ్రవరి 7:**

- అంబేద్కర్ సంఘం నాయకులు కొంకటిలక్ష్మణ్.

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మున్సిపల్ 36వ డివిజన్ కార్పొరేటర్ స్వతంత్ర అభ్యర్థి మంతెన పుష్ప లీలా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజా ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి మంతెన పుష్పలీల మాట్లాడుతూ సామాన్య కుటుంబ నేపథ్యం గల కోటగిరి పాపయ్య కూతురు కలిగిన మంతెన పుష్ప లీలా ను స్వతంత్ర అభ్యర్థి పార్టీ 36వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ కోరారు.సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని డివిజన్ ప్రజల్ని కోరారు. మంతెన పుష్ప లీలా ను ఇండిపెండెంట్ పార్టీ 36వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించండని అయన ఓటర్లను అభ్యర్థించారు.రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. 36వ డివిజన్ గాంధీనగర్ జై భీమ్ నగర్ లో డివిజన్ ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు . అనంతరం డివిజన్ లో భారీ ర్యాలీ చేపడుతూ సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా, ప్రజల కష్టసుఖాలను చూసిన వారిగా మీ డివిజన్ సమస్యలు తెలిసిన మంతెన పుష్ప లీలాను ప్రజలు గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో కొంకటి లక్ష్మణ్, కోటగిరి పాపయ్య, నిరువట్ల రాములు, మైస మొగిలి,పల్లె చిన్నరాజా కొంకటి వెంకటేష్,కోటగిరి కృష్ణ, కాసిపేట రఘునాథ్, రాళ్లపల్లి శ్రీకాంత్, తాళ్లపల్లి యశ్వంత్, సాయి ధీరజ్, బద్రి, పిట్టల రమేష్,ఎక్కిరాల రమేష్,కుమార్ బాబు, తాళ్లపల్లి శ్రీకాంత్, మహిళలు, భద్రమ్మ, కాంతమ్మ, మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.




# నాకు రాజకీయ జన్మనిచ్చిన గడ్డ

- స్టేషన్ ఘనపూర్-కడియం

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి వార్త)**

మున్సిపాలిటీ పరిధిలోని 1, 12, 13, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం ఉంటేనే మన ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోగలమని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అలాగే 14, 15వార్డులలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఈ నెల 11జరిగే మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారు మీకు అందుబాటులో ఉండి మీకు సేవ చేసే విధంగా చూసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఒక్కతాటి ఉండి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్, చాగల్, శివునిపల్లి గ్రామాలను కలిపి మున్సిపాలిటీ చేసానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు తెచ్చానని, అందులో 25కోట్ల పనులు ప్రారంభించుకున్నామని 25కోట్ల పనులు టెండర్లు పూర్తి అయ్యాయని ఎన్నికల తర్వాత ఆ పనులు కూడా ప్రారంభం అవుతాయాని తెలిపారు. వీటితో పాటు 100పడకల అస్పత్రి నిర్మాణం, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల, మున్సిపల్ కార్యాలయం, అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మాణం, టౌన్ హల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణం వంటి అనేక పనులు చేసుకుంటున్నామని వివరించారు. అభివృద్ధి చేసే పార్టీని కాదని ఇతర పార్టీలకు ఓటు చేస్తే మురికి కాలువలో వేసినట్లేనని అన్నారు. అధికారంలో ఉన్న నాడు చేయని వాడు ఇప్పుడు ఎలా చేస్తాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. ఏ అభివృద్ధి పనులు జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా,ఎమ్మెల్యే ద్వారా, ఎంపీ ద్వారా మాత్రమే జరగాలని అన్నారు. ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటన్నంటిని పరిష్కరించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిజాయితీగా పని చేసే వారిని ఎన్నుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న ఎం అభివృద్ధి చేశాడో మనందరికీ తెలుసని అన్నారు. తెల్లారి లేస్తే నన్ను తిట్టడమే అయన పని అని, పని లేని వారికీ మాటలు ఎక్కువని విమర్శించారు. రాజయ్య ఉప ముఖ్య మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి ఘనపూర్ ఒరేగబెట్టింది ఏమి లేదని అన్నారు. సొంత చిన్నాన్న కొడుకు దగ్గరనే దళిత బందు ఇప్పిస్తానని రెండు లక్షలు తీసుకొని మోసం చేసిన ఘనుడు అని ఆరోపించారు. ఇప్పటికే ఒక్కో వార్డులో అభివృద్ధి పనులకు కోటి రూపాయలు కేటాయించినట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 2కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి మాట ఇస్తే ఖచ్చితంగా చేసి తిరుతాడని అన్నారు. నేను ఎం తాగి మాట్లాడటం లేదని, కొంత మంది తాగి సోయి లేకుండా మాట్లాడతారని ఏద్దేవా చేశారు. ఎస్సి కాలనిలోని డ్రైనేజి నీరు వాగు వరకు వెళ్లే విధంగా 4కోట్లతో కాలువ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మరో 50కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో ఒక్క ఎస్సి కాలనీలోనే 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్సి కాలనీ స్మశాన వాటికకు 3ఎకరాల భూమి 3నెలలో కొనిస్తానని అందుకు మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది నేను, మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు తెచ్చింది నేను, మరో 50కోట్లు తెచ్చేది కూడా నేనే అని ఘనపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. 15ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికొండ దేవయ్య, తాటికొండ నవీన్, తాటికొండ కుమార్, మాతంగి అశోక్ లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, కో ఆర్డినేటర్లు, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూపెడ గ్రామంలో నూతన సంత ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 6 ( డిడి 9 వార్త )**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా సంత ను శుక్రవారం జూపెడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సంత నేటినుండి నేటి నుండి ప్రతి శుక్రవారం రోజున జూపెడ సెంటర్లో సంత కొనసాగుతుందని గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు, ఆకుకూరలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు తమ పంటలను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడంతో రైతులకు న్యాయమైన ధర లభించనుందని గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి నేతృత్వంలో ఈ నూతన సంత ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. ఈ సంత ప్రారంభం తో స్థానిక రైతులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో నిత్యావసరాల కొనుగోలు సులభమవడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తూ సంతను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కూరగాయలకు విక్రయిసించడానికి వచ్చిన మహిళను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జూపెడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు గండ్ర గోపాలరావు ఎంపీటీసీ లంజపల్లి శ్రీనివాస్ గ్రామ వార్డు సభ్యులు అంబాల రామ్మూర్తి లంజపల్లి శ్రీకాంత్ గ్రామ పెద్దలు తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి ఇందుర్తి మల్లారెడ్డి నందిపాటి వెంకన్న బోల్లి కొండ మల్లయ్య బుల్లి కొండ రామచంద్రు పైనంపల్లి రఘునాధపాలెం సోలిపురం బచ్చోడు తండా కాకరవాయి రాజారం ఆయా గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# నాగరత్న సేవా సంఘం అధ్యక్షులు birru. ఇస్తారి ఆధ్వర్యంలో

**జనగాం ఫిబ్రవరి 6 (డిడి9) వార్త**

మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కలెక్టర్ల పద్మశ్రీ అవార్డు గ్రహీత మల్లేశం సన్మానించినారు అనంతరం ఎల్లంల గ్రామంలో 19వ చేనేత మహిళలకు శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది ముఖ్యఅతిథిగా జనగాం కలెక్టర్ రిజ్వాన్ పాషా రావాలని ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు



# మండల వ్యాప్తంగా సీఎం కప్ జోరు.. నేడు ఎంపికలు.

**ఫిబ్రవరి 6 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలలో నిర్వహించిన సీఎం కప్2026 క్రీడా పోటీలలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలు నేడు కాఫీ గ్రౌండ్ నందు నిర్వహించబడుతున్నాయని, వాలీబాల్, కోకో, కబడ్డీ, చెస్, క్యారమ్స్ మరియు అట్లాటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని, గ్రామ పంచాయతీ స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఉదయం 10.30 గంటలకు కాఫీడ్ గ్రౌండ్ కు హాజరు కావలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జమ్మిలాల్, మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

# ముఖ్యమంత్రి కప్ పోటీల్లో పీవీఆర్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి 9 వార్త)**

పాలకుర్తి అసెంబ్లీ స్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ - రెండవ ఎడిషన్ క్రీడా పోటీల్లో పీవీఆర్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 10వ తరగతి విద్యార్థిని పురుషోత్తం హన్సిక కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచి కప్‌ను గెలుచుకోగా, 7వ తరగతి విద్యార్థి జోగు సుశాంత్ అథ్లెటిక్స్ (రన్నింగ్) పోటీల్లో వెండి పతకం సాధించారు. వీరిని పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందిస్తూ, శారీరక విద్య ఉపాధ్యాయుడు శ్రీ కొంతం కుమార్ ని ఉత్తమ శిక్షణ అందించినందుకు ప్రశంసించారు.

